# యాక్సిడెంట్

పి. రామలక్ష్మి

మాంగల్యం తంతునా... అని పురోహితుల గోల... మా జా[illegible]కీ చెట్టాపట్టాగా అంటూ ఇంకో వైపున బాజాభజంత్రీల కోలాహలం... ఈ[illegible]లీలావి కటువాలూ అనేసి హోరుగా పాడేస్తున్న స్పీకరు మోత... ఇంతకీ ఎవరి పెళ్ళని? చిట్టితల్లి పెళ్లి.

చిట్టితల్లి ఉత్త పల్లెటూరమ్మాయి! నేటి ఆధునిక అమ్మాయిల్లాగ చీరకట్టడం కూడా చేతరాదు... పైగా "కట్నం పుచ్చుకోని పురుషుడు వస్తే వచ్చాడు, లేకపోతే పెళ్ళివద్దూ, పెటాకులూ వద్దు" అనే ఆధునిక "మనస్సు"న్న అమ్మాయి కాదు. సరిగ్గా అదే కారణంచేతే ఇరవై ఏళ్ళకి మూడు మైళ్ళదూరంలో ఇంకా ఉండగానే ఆ పిల్లకి పెళ్లి, దిక్కులు పిక్కటిల్లేలాగ ఫెళ్ళున జరిగిపోతోంది.

అన్నట్టు పెళ్ళికొడుకు మాట! లక్షణంగా ఇరవైవేలు పుచ్చుకుంటున్నాడు. చిట్టి అన్నదమ్ములు, ఒకడు భిలాయ్ లోనూ ఒకడు రూర్కెలాలోనూ ఇంజనీర్లు, ఒకడు బొంబేలోనూ, ఒకడు కలకత్తాలోనూ డాక్టర్లు కాబట్టి ఇరవైవేలకి అంత ఆయాసపడలేదు. ఆయాసపడవలసినదల్లా చిట్టితల్లి. కాని ఆ అమ్మా[illegible]కు[illegible]రాలు కాస్తన్నా చదువుకోలేదు. అద్దెనవల్లూ, ముష్టి పత్రికలూ, (పొరుగు వాళ్ళవడుక్కుని) టెంపరరీ టెంటుల్లోని థర్డ్‌క్లాసు సినిమాలూ ఇన్నాళ్ళూ కాలక్షేపాలు. కనీసం మెట్రిక్కైనా పాసైందంటే పెళ్లికొడుకు ఒట్టి పుణ్యానికింత డబ్బు గుంజుతున్నందుకు 'అభిమానం' అడ్డువచ్చునేమో - ఏమో? - పెళ్ళికొడుకు సుందర్రావులో మనం భరించలేని మరో సుగుణం ఏమిటంటే తాను కట్నం పుచ్చుకున్నట్టు లోకానికి తెలియకూడదట! చిత్రాతి చిత్రం. తెలిసిన నలుగురి కడుపుల్లోనూ ఈ "రహస్యం" యావజ్జీవ కారాగార శిక్ష ననుభవించాలన్నమాట! పెళ్ళికుమారుడి ఎదురుగా తలలాడించేసినా, పె. కూ. జెమాజెట్టీల్లాటి అన్నయ్యలు వంటింట్లో కొచ్చి విస్తుపోయారు. 'మా అమ్మాయిని కట్నం పుచ్చుకోకుండా చేసుకున్నాడు' అనే గొప్ప సంగతలా వుంచండి. కనీసం 'ఇరవైవేలిచ్చి ఘనంగా పెళ్ళి చేశాం' అనే గొప్పయినా మిగిల్చాడు కాదే! ఇలాటి ధూర్తుణ్ణి చేసుకుని గారాల చిట్టితల్లి సుఖపడి ఏడుస్తుందా?- ఇదికాదంటె ఇంతకంటె ఘనమైన సమ్మంధం వచ్చి చస్తుందా అని యోచించారు. కట్నం పూసెత్తని సంస్కార కుటుంబమది.

'ఏంవే అమ్మడూ! ఇరవైవేలు కట్నం దొంగతనంగా కావాలట అతడికి?— చేసుకుంటావా?—' సందేహంగా అడిగాడు ఒకన్న.

'ఫో అన్నయ్యా!' పెళ్లి పూసెత్తగానే పట్నం అమ్మాయిల్లాగ గులాబీలు పూసే కర్మమేం - పల్లెటూరి అమ్మాయి అనిపించుకుందుకు ఎర్రమందారాలే అయిపోయాయ్ బుగ్గలు.

'ఇదిగో ఫోటో తెచ్చాం. చూస్తావా?—'

'అన్నయ్యో! ఈసారడిగావంటే నూతిలో పడతా—' అని అమ్మదగ్గరకి పరుగు తీసింది.

'అయ్యో చిట్టితల్లీ! మా డిగ్రీలు మా వుద్యోగాలు సంపాయించుకుని వెదుక్కునే ఆరాటంలోపడి నీకు 'చదువు' చెప్పించడమన్నా చేశాంకామే' అని లోలోపల ఆవేదన పడ్డారు.

అయితే ఏకగ్రీవంగా నిర్ణయాని కొచ్చారు. సుందర్రావుతో ముడిపెట్టెయ్యాలి! ఎంతైనా డిగ్రీ చదువులు చదివిన బ్బాయి. పట్టణవాసి. విశాఖలోనో వైజాగులోనో, బెజవాడ్లోనో విజయవాడలోనో, బందరులోనో మచిలీపట్నంలోనో డబ్బొచ్చే పనే చేస్తున్నాడు మరి. వాళ్ళవాళ్ళు ఒప్పుకోడమే చాల్చాలు! చిట్టితల్లి చాయ మధ్యస్థంగా ఉన్నదని వాళ్ళవాళ్ళు మధ్యస్థంగానే పాతికవేలు కట్నమడిగారు. మొదట వంకాయల బేరమూ, విమ్మట చేపల బజారూ అయ్యాక ఇరవైవేలకి దిగారు. 'మరికాస్త నలుపుండకూడదూ పిల్ల! లక్షలాగేద్దుం! తండ్రి నలుపేగాని తల్లి గొప్ప తెలుపైపోవటంనించి ఈ పిల్ల నలుపవడానికి అవకాశం పోయింది!' అని విసుక్కుని నిట్టూర్చారు వాళ్ళవాళ్ళు.

చిట్టితల్లి పెళ్లి పీటలమీద ఎంత తలొంచుకుని కూచున్నా, పెళ్ళికొడుకు చేతులూ కాళ్ళూ కనబడ్డాయి. చిట్టి సంగతేమోగాని - మనలోమాట కాకికి రెండుపెట్టి గుణించవచ్చును. అంత నలుపు సుందర్రావు. వధుకట్నమనేదుంటే అర్ధలక్ష లాగ గలుగును చిట్టి.

ఎవరేమనుకున్నా పెళ్ళిమాత్రం అయిపోయింది. ఆధునికపద్ధతిలో పెళ్ళికుమారునితో వెంటనే పట్నానికి ప్రయాణ ముహూర్తం పెట్టారు. తల్లీ కూతుళ్ళూ, అన్నదమ్ములూ చెల్లెలూ కొంప మునిగినట్టు ఏడవడం చూస్తే ఒళ్ళు జలదరిం

చింది సుందర్రావుకి. ఏమిటా మోటుతనం అనుకుని ఓరగా చిట్టికేసి చూసి మరింత అసహ్యపడ్డాడు. చిట్టిచెవులకి జూకాలు ఆడుతున్నాయి. వీళ్ళంతాచేరి నా గొంతు కోశారు. ఒక నాజూకూ లేదు ఏమీ లేదు. దీన్నేలాగ మేకప్ చేయటం పల్లె వాసపు అమ్మాయిలా? బావురుమని ఏడవడం మాత్రం తెలుసులాగుంది.

ముద్దిపాపిడీ, పాపిడిబొట్టూ, నాగరం, జూకాలూ మోటుగావున్న 'నెకిలేసు' జడగంటల జడా, జరీముద్ద చీరె— పెద్ద బొట్టూ, పులిమేసుకున్న కాటికా, బెదురు చూపులూ, బిగుతు జాకెట్టూ, డజనే గాజులమద్దిన ఫేసనని ఒక వోచీ–ఇవన్నీ చాలినాయికావు నల్లశరీరానికి పసుపు పూత, పాదాలకి దట్టంగా పారాణి ముద్రలు గీతలు. మళ్ళా ఫాషన్ కదూ ఖరీదైన జిగిజిగి జోళ్లూను.

సుందర్రావుకి ఊపిరాడింది కాదు. ఆలోచనలు ఆగిపోతే బాగుండుననిపించింది. నిద్రమాత్రలు మింగుదామనుకున్నాడు. సాధారణంగా చదువుకున్నవారు నేడు చదువుకున్న అమ్మాయిల్నే కోరుతున్నారు. పెళ్ళి చేసుకుంటున్నారు. ఈ పచ్చి పల్లెటూరు మొద్దును ఎలా దారికి తీసుకురావాలి? దీనికి బాగా తర్ఫీదు యిచ్చాకగానీ స్నేహితుల కంట పడనీయరాదు అని ఒక నిశ్చయానికి వచ్చినాక కొంచం ఊపిరి పీల్చుకున్నాడు అతను.

స్టేషన్ దగ్గర్లో బస్సు దిగినప్పటికి సుందర్రావు స్థిమితపడ్డాడు, కాని చిట్టి తల్లికి మహా గాభరాగావుంది. పుట్టింది మొదలుగా ఎద్దుబండి ఎక్కింది, బస్సును తరచుగానూ, విమానాన్ని అరుదుగానూ చూచింది. పెళ్ళి ప్రయాణాలన్నా ట్రెయిన్‌లో చేయలేదు, ఇద్దరన్నలకి పెళ్ళిసంబంధాలు కుదిరాయ్‌గాని (కట్నం పుచ్చుకోడంలేదు) కాలేదింకా.

రైలునుచూసి భూతాన్ని చూసినట్టు భయపడింది. గుండెల్లో ఆవేదన బయలుదేరింది ఆ అమ్మాయికి. పెళ్ళికొడుకును చూస్తే ఒకవిధమైన మంట బయల్దేర్తోంది గుండెల్లోంచి. ఆ మంటకి కారణం–కట్నం పుచ్చుకున్నాడు. అన్నదేనని చిట్టి ఎలా పోల్చుకుంటుంది?– ఉత్త అజ్ఞానురాలు, పల్లెటూరమ్మాయి.

ఏవేవో లోపల్లోపలే అనుకుంటోంది. 'అన్నాయ్ పేపర్లో చదివేవాడు. రైలూ రైలూ, బస్సూ బస్సూ గుద్దుకుంటాయంట! వేలు వేలు జనం చస్తారంట!' భయంతో కంపించింది వాళ్ళు. ఇలాంటి వార్తలు పొద్దున్న పదిగంటలకొచ్చే చందాకట్టిన పేపర్లోంచి చదివి వినిపించేవాడు వాళ్ళ పెద్దన్నయ్య. వీధిబళ్లోనే స్కూలు ఫైనల్ చదవేసిన (నాలుగు


Phone : 3692 Grams : **KAGHAZ**

PLEASE CONTACT

# NADELLA SURAIAH & CO.,

Samarangam Chowk, **VIJAYAWADA-1**

**FOR**

**ANY VARIETY OF QUALITY PAPERS and BOARDS**

**OF**

**THE SIRPUR PAPER MILLS LTD.,**
**Sirpur Kaghaznagar (A. P)**

**ORIENT PAPER MILLS LTD.,**
**Brajhajnagar (Orissa)**

**ORIENT PAPER MILLS LTD.,**
**Amlai (M. P)**

క్లాసుల అవుతుంది మరి అప్పుళ్ళో) ఇటి ఇలాంటి విచిత్రవార్తలు తెలుగుపేపర్లో అప్పుడప్పుడు చూసేది. నవలల్లో వర్ణనలు తప్ప ఇతరాలు బోధపడేవి కావు.

ఆరు నెలలు గడిచేసరికి సుందర్రావు కోరుకుంటున్న దారికి తీసుకొచ్చాడు. ఇంకా మోటు బంగారు నగలు మూల కెళ్ళిపోయింటాడు. బీర్వాలో పెట్టేసింది. ఆ జాకాల స్థానాన్ని రింగులు ఆక్రమింపుతున్నాయి. నాగరం చెరిపించి నరుగుడు చెట్లలాంటి లోలాకులు కొన్నాడు. మోటు నెక్‌లెస్ నాజూగ్గా మారింది. ముత్యాలగాజులు, తెల్లరాళ్ళ దండలూ, ఉప్పుంచీ, ఎత్తుమడమల జోళ్లూ అన్నీ వచ్చాయి. అనక మువ్వల పాంజవాలు తాకిపారేయమని మళ్ళీ కాస్త ఆలోచించాడు సుందర్రావు.

వంగి కొళ్కెం తీస్తున్నది బాధగా చిట్టితల్లి.

"ఉండనీ ఉండనీవే— ఇప్పుడు మళ్ళీ ఆ పాతవొచ్చినట్టున్నది!" అని తీక్షణంగా చూసిన సుందర్రావుని గుడ్లప్పగించి చూసింది చిట్టి.

పాపిడిలేని తలకట్టూ, చెవులకు కమ్మలబదులు రెమ్మలూ, ముక్కుపుడక లేని ముక్కూ, చిన్న నామంలాంటి తిలకం, ఐబ్రో పెన్సిల్ చేసిన ఆ కర్ణాంత నయనాలూ, బజారు బ్రాసరీస్, చిత్రమైన కటింగుగా స్లీవ్‌లెస్ బ్లౌజూ, వీటన్నిటితో గమ్మత్తుగా వుంది చిట్టి. మెత్తని నైలెక్స్ చీరె, లంగా లేను కనిపించేలా పాదాలు తాకుతూ కట్టుకుని, హైహీల్సు తొడుక్కొని నడవడ చేతకాక నడుస్తుంటే అదో గమ్మత్తు. వాళ్ళమ్మగాని చూస్తే— "మహాలక్ష్మిలాంటి పిల్ల మహమ్మారిలా అయింది" అని ఏడ్చేదే గాని, సుందర్రావు పెళ్ళాన్ని ఎప్పుడు ధైర్యంగా చూస్తున్నాడు. అయితే సహజసిద్ధంగా రావల్సిన స్టయిలూ గట్రా వచ్చిపడితాయి కావు చిట్టితల్లికి. అంతే స్టయిల్‌గా నడవడం, స్టయిల్‌గా చూడడం, స్టయిల్‌గా పెదవి కొరుక్కోడం లాంటివి. పాదం మడమలు నేలకి దబ్బుదబ్బున కొడుతూ నడిస్తే అదో అందంట. తలవొత్తి-తర్వాత కన్నులెత్తిచూస్తే అదొక వింత సొగసట!

ఇక పల్లెటూరి మందకొడితనం ఎలా వదిలించేది. దిక్కుతోచింది కాదు ఒక పట్టాన అతనికి. పురుషుల మధ్యకెప్పుడూ రాదు చిట్టి, ఎదురుపడదు. వరసకి అన్నలైనవాళ్ళకూడా 'వార'న నిలబడి సమాధానాలిస్తుంది. ఇక పరాయి మగాళ్ళతో మాట్లాడ్డమా! సరే—

అంచేత ముందుగా పూజలూ పునస్కారాలు కాస్త తగ్గించమన్నాడు. ఆ వెనుక మానెయ్యమన్నాడు కూడా.

బిక్కమొగం పెట్టింది చిట్టి. "నోములు నోచుకోవద్దా!" అంది నీరసంగా.

"నీ నోములే నా కొంప తీశాయి. నన్ను నామెడకి కట్టాయి" అనుకున్నాడు లోపల్లోపల. "ఏ నోములూ వద్దు, ఏ శ్రావణ మంగళ శుక్రవారాలూ వద్దు, ఏ కార్తీక మార్గశిర మాసాలూ వద్దు, వరలక్ష్మి, మంగళ గౌరీ, వ్రతాలొద్దూ, శనివార సోంవారోపవాసాలొద్దు" అన్నట్టుగానే చెప్పేశాడు.

"మా యింట్లో మొదట్నుంచీ శనివారం చేస్తున్నాం మానేస్తే అపచారం కాదూ?—" అమాయకంగా అన్నది.

"జవాబులు చెప్పడం మానెయ్యి! దేవుడేవిటి? ఏడీ ఆ దేవుడు? దెయ్యం లేనప్పుడు దేవుడూ లేనట్టే—" అతని మాటల్లో గొప్ప తిరస్కారం.

"మా పొరుగింటి మామ్మ గారికి దొడ్లో దెయ్యం కనబడిందట ఒకనాడు—"

"తగలడమను. నువ్వు "దేవుడ"ంటే మాత్రం వీల్లేదు."

చిట్టికి ఎవరో అంతరంగంలో చెప్తున్నట్టనిపించింది,

"ఈ పూజలూ పురాణాలూ నేడు గాడిదగుడ్డూ కంకరపాసులూ నమ్మా! అవన్నీ ఇప్పుడు సింగినాదాలమ్మడూ! నీ మొగుడే నీ దేవుడనుకో, దేవుడూ దెయ్యం అన్నీ నీ మొగుడులోనే వున్నాయి. దెయ్యమంటేకట్నందెయ్యం."

దేవుణ్ణి ఎత్తిపెట్టేసి – చెట్లమీదా






తర్వాత

**HEARTY DIWALI GREETINGS**

To
All our
Customers &
Patrons

# SWATANTRA ART PRINTERS

**Machavaram P. O.**
**VIJAYAWADA - 4**

Phone : 4336

ఆకాశంమీదా చూడటం మొదలు పెట్టింది దేవుణ్ణి. మనసులోనే పూజలు సరిపెట్టేది.

ఒకరోజు - పరాయి పురుషుల మధ్యకి రాను అంటూ కంట తడిపెట్టుకుంది. సుందర్రావు అగ్నిహోత్రుడైపోయాడు "ఎలా రావో చూస్తాను. నీకిన్ని సోకులు నేర్పింది నా పెళ్ళామని చెప్పుకుందుకేగా - నేనిన్ని తిప్పలూ పడింది నవ నాగరికంగా కనపడేందుకేగా-' అంటూ బరబర లాక్కువెళ్ళిపోయాడు వీధిలోకి ఆవిణ్ణి.

చిట్టితల్లి అదే మొదటిసారి పట్నం కలయ చూడడం; పెద్ద పెద్ద భవనాలూ, ఓ యబ్బ తిరణాల కాదు గదా యింత జనం! ప్రపంచకంలో యిన్ని కార్లుంటాయా ?

ఆ మహారోడ్డు చూస్తూ నివ్వెర పోయింది. వాళ్ళ ఊళ్లో పంటకాలవకీ, కంకర రోడ్డుకీ ఆట్టే తేడా వుండదు. బురదబురద, చెత్త చెత్త చండాలమూను. ఇక్కడకూడా వగైరా వగైరా ఉన్నాగాని చిట్టి కళ్ళబడటంలేదు. అంతా కొత్తలోకం తెల్లని బట్టల్లో మల్లెపువ్వులాంటి మనుషులు! రంగు చీరల్లో సీతాకోక చిలుకలు ఆడవాళ్ళు. అప్పుడు కాస్త ఫరవాలేదు అన్నట్టు తనచీర చూసుకుంది. అలా చూసుకున్నాక, మామూలుగా తలెత్తి అయోమయంలో పడిపోయింది. కళ్లు చీకట్లు కమ్మాయి. తన ముందర సుందర్రావు లేడు. ఒళ్ళంతా చెమటలు కారిపోగా కంగారు కంగారెత్తిపోయి ఏడవబోయింది,

రోడ్డు దాటేసిన సుందర్రావుకి ఒళ్లు మండిపోతోంది. ఈ పరాకు సుందరిని చూస్తుంటే! సుందర్రావు కనబడ్డాడు. జానపద సినిమాలో హీరోయిన్‌లాగా కెవ్వున అరిచి పరిగెడుతూ నడిరోడ్డున చిక్కుకుంది ఆ అమ్మాయి. ఎదురుగ్గా భూతంలాగ లారీ, దానివెనక బస్సు, అటూ యిటూ కారుల జోరులు, వెనక్కి తప్పుకుందామంటే రిక్షాలు, ప్రక్క ప్రక్కన సైకిల్సు. అంతా పద్మవ్యూహం లాగున్నది. తనపని సరి అయిపోయింది. రేపు ప్రొద్దున్న పెద్దన్నయ్య చదివే

పేపర్లో- 'చిన్న లారీ కింద ఒక పడుచుపిల్ల' అనుకుంటూ కళ్ళు పెళ్ళు తిరగ్గా మసకమసక అయిపోయిన ప్రపంచం మధ్యన నిలబడిపోయింది. కానీ ఏమీ జరగలేదు. చిట్టి ఆతనికి సుందర్రావు దగ్గరికి వెళుతున్నా కాళ్లు స్వాధీనం లోకి వచ్చాయికావు. ఒకే పని ఒణుకుతున్నాయి. గుండె ఆగిపోయినట్టు దడదడ మంటూ ది. 'సోడా తాగుతాను, ఏమంటోయ్!'

'ఏ మొహం సోడా యేంటి! ఐస్‌క్రీమ్ కావా ... గొద్దాలు నిండివున్న ఆ సోడా గదిని విస్తుపోతూ చూస్తున్నది చిట్టి:

'హల్లో సుందర్రావ్!' చిట్టి ఉలిక్కి పడ్డది. తూతూ అవి జాకెట్లో వూనుకుంది

'ఏవిటోయ్ సుందర్రావ్ ఏంటి విశేషాలు?' అన్నాడు ఆగంతకుడు (చిట్టికి) చూసీ చూడనట్టు ఆ పిల్లను గమనిస్తూ.

'ఆఁ ఏముంటాయ్! ఇది నా వైఫ్—'

అతనికి ఏభై ఉంటుంది వయసు. పరికించాడు,

'సుజా! ఇదిగో ఈయన నా స్నేహితులు!' పరిచయం చేశాడు, 'గ్లాడ్ టు మీట్ యూ' అని తియ్యగా వయ్యారంగా పలికింది సుజా.

'ఆఁ— బాగా చదువుకున్నారా మీ శ్రీమతి? —' తెలుగుపరిచయానికి ఇంగ్లీషు అవసరమేవిటా అనుకుంటూ అన్నాడా యన.

'ఆఁ— ఏదో! అన్నట్టు మీ మధ్యని కథలు రాస్తున్నారా?—' నసిగేసి మాట మార్చాడు సుందర్.


చిట్టి సుజాగా మళ్లీ మారాల్సిపోనని ప్రాణాలు గుప్పిటపట్టుకుంది. కథలు రాసే మనిషి బట్టి ఆదరా బాదరా వెళ్లిపోయాడు.

'హమ్మయ్య' అనుకుని ఇవతలపడ్డా రిద్దరూ.

*

ఒకరోజు అద్దంముందు నిలబడి జెడ అల్లుంకుటూంది చిట్టి. హడావిడిగా వచ్చిన సుందర్రావు ఆవిడ జడకి రిబ్బను ముక్క వేసుకోనిచ్చాడు కాదు. కొసలు కుచ్చు లాచేసి అక్కడో వింతఅభరణాన్ని క్లిప్ చేశాడు.

ఆ ఊళ్లో బీచీవున్నది కాబట్టి, షైరు వెళదామన్నాడు సుందర్రావు. 'అమ్మో నేనురాను' అనడం చిట్టి మానేసి కొద్ది రోజులైంది మరి. ధైర్యంగా త్రీ కెళ్ళాడుకాని తిరుగు ముఖంలోనే జరిగిం దిగమ్మత్తు.



మహారాణీ పేటవైపునుంచి నడుచుకుంటూ కొంతదూరం వచ్చి బస్సుస్టాపు దగ్గర నిలబడ్డారు బస్సుకోసం. ఇంతలో పెద్ద బస్సొకటొచ్చింది. ఇంకా సాయంత్రం ఏడు కాలేదేమో—అందులో జనం క్రిక్కిరిసి వున్నారు. ఎలాగో సర్దుకుని నిలబడి వెళ్ళిపోదామనుకున్నాడు సుందర్రావు. 'ఎక్కు ఎక్కు' అని తొందర చేశాడు ఆవిడని. చిట్టి ఎక్కిందెలాగో. కాని మరుక్షణంలో గుండె బేజారెత్తి కళ్ళు చీకట్లుకమ్మేశాయి. ఈ బస్సుకి మరీ హైద్రాబాద్ స్టైయిల్. సుందర్రావు కాలు పెడుతూండగానే కదిలిపోయింది. ఏం చేస్తాడు సుందర్రావు? ఈ మధ్య లావెక్కి, బస్సులోకి చురగ్గా వెళ్ళలేకపోయాడు. చిట్టి కెవ్వున కేక వెయ్యటంతో బ్రేకులుపడ్డాయి బస్సుకి. కాని బ్రేకు పడేదాకా ఎక్కడ? చిట్టి గెంతేసింది ఫుట్ పాత్ మీదికి. 'అయిపోయింది. చచ్చిపోయింది తను. రేపు పేపర్లో ఇంతింత పెద్దఅక్షరాలు పడతాయి— పట్టణవాసం మెట్టిన పల్లెటూరమ్మాయి ప్రమాదవశాత్తూ నడిరోడ్డుమీద చచ్చిపోయింది' అనుకుంటూ చచ్చిపోకుండానే యేడ్చుకుంటున్నది. స్తంభించిపోయి నిలబడ్డ చిట్టిని లాక్కు వెళ్ళిపోయాడు సుందర్రావు.

ఇదివరకు బజార్లో నడవడం తనవల్ల కాదని యేడ్చి సుందర్రావుదగ్గిర మొత్తుకున్న చిట్టి ఇప్పుడు బస్సుల్లో వెళ్ళడానికి కూడా గట్టి అభ్యంతరం చెప్పడం మొదలెట్టింది. యేమాట కామాటే చెప్పుకోవాలి, ఈ మధ్యని భార్యమాటని మన్నించటం కొద్దిగా నేర్చుకున్నాడు సుందర్రావు. అయితే తన పిచ్చివాలకంతో అతనిచ్చే 'గౌరవానికి చెప్పుదెబ్బలు తూలించుకుంటూంది చిట్టి' రిక్షాలో మొగుడిపక్కన కూచుని ప్రయాణిస్తున్న చిట్టికి సింహాచలం సంపెంగపూల కట్టలు కంటబడ్డాయి. పువ్వులాంటి మన పాయె ఆడదానికి.

'పువ్వులు కొనుక్కుంటానే?' అంది సంతోషాన్నూ.

'నువ్వు అడవిలో పుట్టాల్సింది' అని చీదరించుకున్నాడు. పూలమనసుమీద బూటుకాళ్ళతో నడిచేశాడు. పువ్వుల్ని ప్రేమించనివాళ్ళు మనుషులు కారు. డబ్బుని ప్రేమించేవాళ్ళు మనుషులు కాదు. అవిరెండూ చేసే సుందర్రావు ఎవరో? మనసులేని మరబొమ్మా?

*

విశాలమైన ఆ పట్నంలో చిట్టి అధునికతను అలవరచుకుందిగాని, దాన్ని మనసుకి మప్పలేకపోయింది.

అనుక్షణం ఆమె గుండె స్పందిస్తూనే వుంటున్నది చిత్రంగా.

ఒక వింత, ఒక అద్భుతం ఏ క్షణాన అయినా జరిగిపోవచ్చు అన్నట్టు చిట్టికళ్లు దిక్కులు చూస్తుంటాయి.

బస్సులో ఉన్నంతసేపూ అది దేనికో దానికి గుద్దుకోక తప్పదు అనుకునేది. గమ్యం చేరిపోగానే ఏమీ అనిపించేది కాదు. అంతస్తులమీద అంతస్తులున్న హొటల్లో కెడితే ఆ అంతస్తులు ఉన్నట్టుండి కింద ఉన్నవాళ్ళమీద కూలిపోతాయి ఒక అద్భుతక్షణంలో అని ఎదురుచూస్తున్నట్టు నిలిచేది. కాని ఏం జరిగేది కాదు. బీచిలో కూచుండగా సముద్రం పొంగి అందర్నీ ముంచేస్తే?— కాని కూచున్నంతసేపు కెరటాలు పాదాలతో ఆడుకుని వెళ్ళిపోయేవేగాని ముంచేసేవి కావు. వెన్నెల్లో డాబామీద కూచుని కబుర్లాడుకుంటుండగా గొట్టాం పట్టుకు పైకెక్కిన దొంగ చురకత్తి చూపించి జడిపించి నగలు మూటకట్టుకుని అల్లకల్లోలం చేస్తాడు. యేడుపులు మొత్తుకోళ్లూ, పోలీసులు.

ఏవిటా పరధ్యానం అని సుందర్రావు మందలించాలి! చిట్టి ఈ లోకంలో పడాలి.

పండుగ రేపనంగా షాపింగుకి బయలుదేరారు.

దుకాణాలు, వాటి మిరిమిట్లు చూసుకుంటూ సుందర్రావు అడుగులో అడుగు వేస్తున్నది చిట్టి. ఇంతలో ఎవరో చిట్టి చేతిని లాగి నొక్కి వదిలివేయడం జరిగింది. కెవ్వున కేక వేయబోయి గొంతుక నొక్కుకుంది. భీతహరిణేక్షణ అయి వెనక్కి చూసింది. ఎర్రని మొహానికి నల్లటిగడ్డం అమరిన నలభైయేళ్ళ సూటూ బూటూ మనిషి ఇంకా కన్ను కొడుతూనే వున్నాడు. వాడిని తిడుతూ ముందుకు సుందర్రావు దగ్గరకి పరిగెత్తింది చిట్టి. ఒళ్లుకంపరమెత్తుతుండగా జరిగిందిచెప్పింది అతనితో. సుందర్రావు తేలిగ్గా నవ్వేసి— 'మరి పట్నంఅంటే మజా కానా?' అన్నాడు. యిద్దరూ ముందుకుసాగారు. కారులు పూసుకుని వెళ్ళి దుమ్ముకళ్ళల్లో పడేస్తున్నాయి. మనుషులు రాసుకుంటూ వెళ్తున్నారు. అమాయకుల్లా. ఇవాళ పెద్ద అద్భుతం జరగవలసిందికదా అనుకుంది చిట్టి. ఏమో ఇప్పుడు జరక్కూడదూ?— ఎవరైనా కారులోకి తనని చెయిపుచ్చుకు లాగేసి స్పీడెక్కించేస్తే?— సుందర్రావు ఎంత అరచినా లాభం వుండదు. జనం నెత్తిమీదనుంచి ఇసుక వేసినా రాలదు.

సుందర్రావు చెయ్యిపట్టుకు నడుద్దామనుకుంది. కానీ 'మరీ పాపవైపోతున్నావు' అని విదిలించికొడితే?—

*

చిట్టి ఊహించిన అద్భుత సంఘటన, మహావిశేషం విచిత్ర ఉదంతం ఇంతవరకు జరగనేలేదు. అయినా చిట్టి అలాంటిదాని కోసం ఎదురుచూడటం మానలేదు. ఎందుకో అంత నమ్మకం పట్టుకుంది చిట్టికి తను పుట్టింది ఏదో ఒక గొప్ప వండర్ని ఎదుర్కోడానికే. అది ఎప్పుడు జరుగుతుంది చెప్మా?

కొన్ని నెలలు జరిగినా, అద్భుత విశేషాలేవీ జరగలేదుగానీ, చిట్టి నమ్మకం కూడా పోలేదు.

ఒకరోజు ఏమైందంటే సుందర్రావు కొత్త చుట్టాన్ని వెంటేసుకొచ్చాడు. అతను సుందర్రావుకేమీ తీసిపోడు నలుపులో. కాని చాలా పొడవుగా వున్నాడు మనిషి. పెళ్ళి కావలసిన కుర్రవాడు. చిట్టిని 'వదినగారూ' అంటూ పిలిచాడు. గాభరాపడింది చిట్టి మొదట. తర్వాత సుందర్రావు కళ్ళెర్రజేస్తాడని తమాయించుకుంది.

కబుర్లతో ఈ ఊళ్ళో పెళ్ళిచూపులు చూసుకుందుకు వచ్చేడు సూర్యారావు అని తెలుసుకోగలిగింది చిట్టి. సకల ఏర్పాట్లూ జరిగినాయ్. సూర్యారావుని తీసుకుని సుందర్రావూ అతగాని జీవన

చేసుకొని బయల్దేరారు పెళ్ళివారి చేకి. పిల్లను చూస్తూ సూర్యారావుకన్న చిట్టి ఆశ్చర్యపడిపోయింది. నేస్తం కడవారిను చూసి. పట్నవాసపు పిల్లయినా అవాసనే లేకుండా ముస్తాబయి వున్నది సుందరి. సుందరి అనే పేరు కుదవలసినంత పిల్లని తోడు వుంది. పొగసూ సోయగమూ వున్నాయి. అట్టే చదువుకోలేదట. ఐనా కాలం చదువేమో? తనకదీ లేదుగా, పూర్తి చదువే తనది.

పిల్ల తెల్లగా వుంది. కాస్తో కూస్తో చదువుకుంది, ఈ పెళ్ళి కుదురుతుంది తప్పక! కుదరకేమౌతుంది? కట్నం సంగతి ఒకటుంది. ఎంతైనా సుందర్రావుకి ఆప్తమిత్రుడు గదా! పాతిక వేలకి ఒప్పుకుపోడానికి సిద్ధమయ్యే వుంటాడు.

ఇంటికి తిరిగి వచ్చారు. కథానాయకుడి అభిమతి తెలుసుకుంటూనే కొయ్యబారిపోయింది చిట్టి ఉసూరుమంది. ఆ పిల్లని తన చిన్న అన్నకి కుదుర్చుకుంటే పోవును!

తన తెలివి తగలడినట్టే వుంది. కులం గిలం చూసుకోకుండా పెళ్ళి కుదర్చాలనుకోవడేమిటి? పెళ్ళి సంబంధాలు ఎవరింట్లో ఖాయం తనం తనకెప్పుడబ్బుతుందో?


సూర్యారావు అయిష్టానికి కారణం 'అమ్మాయి ఎక్కువ చదువులు చదవక పోవడం; ఆ పిల్ల తెలుపుకు ఒక ఛాయ తక్కువగా వున్నదట.

'మావారే మంచిమనిషిలా వున్నాడే' అనుకుంది చిట్టి కాబోయే కొత్త పెళ్ళి కొడుకు కోరికలు వింటూ. అబ్బాయికి అత్తగారిల్లు ధగధగ మెరిసే మేడ కాక పోవడం బాగులేదట ముఖ్యంగా. అంటే వీళ్ళ మొహానికి కట్నం స్తోమతు ఎక్కడ అని వ్యంగ్యమేమో? ఇతగానిలో ఒక విచిత్ర సుగుణం ఉంది. కట్నం యాభై వేలు యివ్వగల శక్తివంతులు అయితే కులం వేరైనా అభ్యంతరపెట్టరట వాళ్ళ అమ్మా నాన్నా. కులాంతర వివాహాలు, వర్ణ వర్గ దేశాంతర వివాహాలు జరుగుతున్నాయిగాని, ఇలాటి కులాంతర్వివాహాదర్శం కనీవినీ ఎరగరెవ్వరూ.

'అసలా అమ్మాయిది పల్లెటూరి మొహం!' అన్నాడు సుందర్రావు మిత్రుడికి వత్తాసు పలుకుతూ.

నడినెత్తిన పిడుగు పడినట్టనిపించింది చిట్టికి. అమాట అన్నమనిషి తన విభుడు!

'అసలు వాళ్ళది పల్లెటూరయ్యా! కాకపోతే ఆ మొహాలు చూడు ఎలా యేడుస్తున్నాయో నూనెకారుతూ! మగ



● కొత్తగా పెళ్ళయి పట్నంలో కాపరం పెట్టిన కొన్నాళ్లకి భార్య – 'ఏమండోయ్. ఒక రహస్యం చెప్పనా?'

భర్త – ఏమిటది?'

భార్య – 'కొన్నాళ్ళల్లో మనం ముగ్గురం కాబోతున్నాం'

భర్త సంతోషంతో – 'నిజంగా?'

భార్య – అవును. మా అమ్మ వస్తానని రాసింది. పట్నం చూడాలని వుందిట.'

పిల్లల చదువులకని పట్టణంలో కాపురం పెట్టారు.' అన్నాడు సుందర్రావు.

'అలాగా!' సూర్యారావు అన్నాడు నోరు తెరిచి ఆలోచిస్తూ.

చిట్టి చైతన్యరహితంగా కూచుని వుంది. నల్లరాతి బొమ్మలా కూలబడి వున్నది ఆ కుర్చీలో.

'నాకెలాగూ తప్పిందికాదు' అని చిట్టి వైపు చూసి చిన్నగా నవ్వి 'నా తిప్పలేవో నేనుపడి ఇప్పటికిలా తేరుకున్నాననుకో—నువ్వు మాత్రం అలాటి ఇబ్బందులు కొనితెచ్చుకోకు! స్వచ్ఛమైన పట్నవాసపు అమ్మాయిని కట్టుకో' అన్నాడు హితుడుగా సుందర్రావు.

ఇన్నాళ్ళకి తెలుసుకుంది – చిట్టితల్లి; సుందర్రావు తనని పెళ్ళాడటంకంటె అద్భుతం ఇంకోటి లేదని తను చూసిన, అనుభవించిన అద్భుతం యిది.

ప్రపంచ అద్భుతం తన యింట్లోనే వుంది. ఇది తన పెళ్ళినాడే జరిగిపోయిన యాక్సిడెంటు అని తోచింది ఇన్నాళ్ళకి చిట్టికి!

●●●